# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

## తరచుగా అడిగే ప్రశ్నలు

**ప్ర 1. ఈ పథకం ఎలా పనిచేస్తుంది?**

ఇది ఒక సంవత్సర కాలానికి వర్తించే వ్యక్తిగత ప్రమాదబీమా పథకం. ప్రతి సంవత్సరం పాలసీని పునరుద్ధరించుకోవచ్చు. ప్రమాదం వల్ల మృతిగాని, అంగవైకల్యంగాని సంభవిస్తే బీమా రక్షణ ఉంటుంది.

**ప్ర 2. ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలేమిటి? ప్రీమియం ఎంత చెల్లించాలి?**

ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

| ప్రయోజనాల పట్టిక | బీమా మొత్తం |
|---|---|
| ఎ) మృతి | రూ. 2.00 లక్షలు |
| బి) రెండు కళ్ళు గాని రెండు చేతులుగాని, రెండు పాదాలు గాని పూర్తిగా నష్టపోయినా ఒక కన్ను పూర్తిగా చూపుకోల్పోయి మరియు చేయి లేదా పాదం పనిచేయకపోయినా | రూ. 2.00 లక్షలు |
| సి) ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా పాదం పూర్తిగా పని చేయకపోయినప్పుడు | రూ. 1.00 లక్ష |

ఒక సభ్యుడు ఏడాదికి చెల్లించవలసిన ప్రీమియం రూ. 12/-

**ప్ర3 ప్రీమియం ఎలా చెల్లించాలి?**

ఖాతాదారుకున్న పొదుపు ఖాతానుంచి నమోదు చేయించుకునే సమయంలో ఇచ్చిన ఆటో డెబిట్ సౌకర్యం అనుమతితో ప్రీమియంను బ్యాంకు తీసుకుంటుంది. ప్రతి ఏటా పథకం అనుభవాల పునః సమీక్ష చేస్తూ పథకంలో చేపట్టే మార్పులు, చేర్పులకు లోబడి పథకం అమలయినంతకాలం ప్రతి ఏటా ప్రీమియం ఆటో డెబిట్‌కు ఒకేసారి సభ్యుడు అంగీకార పత్రం ఇవ్వవచ్చు.

**ప్ర4. ఈ పథకాన్ని ఎవరు అందిస్తున్నారు? ఎవరు నిర్వహిస్తారు?**

ఈ పథకాన్ని ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలు (పిఎస్‌జిఐసిలు) మరియు అవసరమైన అనుమతులను పొంది ఒకే విధమైన షరతులతో ఈ పథకాన్ని అందించే ఇతర సాధారణ బీమా కంపెనీలు భాగస్వామ్య బ్యాంకుతో కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తాయి. ఈ పథకం వర్తింప చేసే బ్యాంకులు తమ ఖాతాదారుల కోసం ఈ పథకాన్ని అందించుటకు ఏ బీమా కంపెనీనైనా నియమించుకునే స్వేచ్ఛను కలిగి ఉంటాయి.

**ప్ర5. పథకానికి అర్హులు ఎవరు?**

భాగస్వామ్య బ్యాంకులో పొదుపు ఖాతా ఉన్న 18 సం॥ - 70 సం॥ మధ్య వయస్కులైన వారు ఈ పథకంలో చేరుటకు అర్హులు. ఒకే బ్యాంకులో కాని, ఇతర బ్యాంకుల్లోకాని ఒక వ్యక్తికి ఎక్కువ పొదుపు ఖాతాలుంటే ఒకే ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరవచ్చు.

**ప్ర6. నమోదు కాలవ్యవధి ఏమిటి? ఎలా నమోదవ్వాలి?**

ప్రారంభంలో 2015 జూన్ 1 వ తేదీ నుంచి 2016 మే 31వ తేదీ వరకు బీమా రక్షణ ఉంటుంది. పథకంలో చేరే వారు ప్రీమియం చెల్లించుటకు ఆటో డెబిట్‌కు అంగీకారం తెలిపి 2015, మే 31వ తేదీలోపు నమోదు కావచ్చు. ఈ తేదీని 2015, ఆగష్టు 31వ తేదీ వరకు పొడిగించవచ్చు. ఈ తేదీ తర్వాత జరిగే నమోదుకు వార్షిక ప్రీమియం మొత్తాన్ని చెల్లించి, మిగిలిన కాలానికి మాత్రమే వర్తించే బీమా రక్షణకు షరతులకు లోబడి నమోదుకావచ్చు.

**ప్ర7. ఈ పథకంలో తొలి ఏడాదిలో చేరని అర్హులైన వ్యక్తులు తర్వాత సంవత్సరాలలో చేరవచ్చా?**

చేరవచ్చు. ఆటోడెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించాలి. క్రొత్తగా అర్హులైన వారుకూడా రాబోయే సంవత్సరాల్లో చేరవచ్చు.

**ప్ర8. పథకం నుంచి వైదొలగిన వ్యక్తులు మళ్ళీ చేరవచ్చా?**

పథకం నుంచి వైదొలగిన వ్యక్తులు, రాబోయే సంవత్సరాలలో వార్షిక ప్రీమియం చెల్లించి, షరతులకు లోబడి పథకంలో చేరవచ్చు.

**ప్ర9. ఈ పథకానికి మాస్టర్ పాలసీ హోల్డర్ ఎవరు?**

భాగస్వామ్య బ్యాంకులే మాస్టర్ పాలసీ హోల్డర్లు. భాగస్వామ్య బ్యాంకుతో సంప్రదించి పిఎస్‌జిఐసిలు / ఎంపిక చేసుకున్న బీమా కంపెనీలు వినియోగదారుడికి సౌకర్యంగా, సరళంగా ఉండే విధంగా పథక నిర్వహణ మరియు క్లెయిం పరిష్కార ప్రక్రియలను రూపొందిస్తాయి.

**ప్ర10. ప్రమాద బీమా హామీ ఎప్పుడు ఆగిపోతుంది?**

క్రింద తెలిపిన సందర్భాలలో ప్రమాద బీమా వర్తింపు ఆగిపోవడం లేదా పరిమితం కావడం జరుగుతుంది.

1. 70 సం॥ వయస్సు వచ్చినప్పుడు (పుట్టినరోజు దగ్గర వయస్సు).
2. బీమా అమలు చేయడానికి లేకుండా బ్యాంకు ఖాతా మూసివేసినప్పుడుగాని, ప్రీమియం చెల్లింపుకు తగినంత మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో ఉంచనపుడుగాని.
3. సభ్యుడు ఒకటికన్న ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా బీమా వర్తింపు పొందుతున్నా, వాటికి ప్రీమియం బీమా సంస్థకు పొరపాటున వసూలైనా బీమా వర్తింపు ఒక ఖాతాకే పరిమితమవుతుంది. అదనంగా కట్టిన ప్రీమియం తిరిగి చెల్లించరు.

**ప్ర11. బీమా కంపెనీ మరియు బ్యాంకు నిర్వహించే పాత్రలేమిటి?**

1. బ్యాంకు / బ్యాంకులతో కలిసి భాగస్వామ్యంతో ఇటువంటి పథకాన్ని అందించడానికి అంగీకరించే పిఎస్‌జిఐసిలు, ఇతర సాధారణ బీమా కంపెనీలు ఈ పథకాన్ని నిర్వహిస్తాయి.
2. ఒకే వాయిదాలో ఖాతాదారులనుంచి గడువు తేదీలోపలగాని, గడువుతేదీనగాని ఖాతాదారు ఎంచుకున్న విధంగా 'ఆటో-డెబిట్' విధానంలో చెల్లించాల్సిన వార్షిక ప్రీమియంను వసూలు చేసి బీమా కంపెనీకి బదిలీ చేయాల్సిన బాధ్యత భాగస్వామ్య బ్యాంకుదే.
3. నిర్దేశిత విధానంలో నమోదు ప్రతం / ఆటో డెబిట్ అనుమతి పత్రం / అంగీకార మరియు ప్రకటన పత్రాన్ని పొందాల్సిన బాధ్యత భాగస్వామ్య బ్యాంకుదే. క్లెయిం పరిష్కరణ సమయంలో పిఎస్‌జిఐసి / బీమా కంపెనీలు ఈ పత్రాలు అడగవచ్చు. ఈ పత్రాలను ఏ సమయంలోనైనా సమర్పించమని కోరే హక్కు పిఎస్‌జిఐసిలకు / బీమా కంపెనీకి ఉంటుంది.

**ప్ర12. ప్రీమియం ఎలా వినియోగిస్తారు?**

ఎ. పిఎస్‌జిఐసి / ఇతర బీమా కంపెనీలకు చెల్లించే ప్రీమియం : ఏడాదికి ఒక సభ్యుడికి రూ. 10/-

బి. బిసి / మైక్రో /కార్పోరేట్ / ఏజెంటుకు ఖర్చుల నిమిత్తం చెల్లించే మొత్తం ఒక సభ్యుడికి ఏడాదికి రూ. 1/-

సి. భాగస్వామ్య బ్యాంకుకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం చెల్లించే మొత్తం : ఒక సభ్యుడికి ఏడాదికి రూ.1/-

**ప్ర13. వినియోగదారుడికి ఉన్న ఏదైనా ఇతర పథకాల బీమా రక్షణకు అదనంగా ఈ పథకం కింద బీమా వర్తిస్తుందా?**

అవును.